# విశాలాంధ్ర
# గోదావరి జిల్లా
## ఏలూరు, పశ్చిమగోదావరి

## పేదల ఆరోగ్యం కోసమే ఫ్యామిలీ డాక్టర్

**జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

**విశాలాంధ్ర - భీమవరం టౌన్ :** నిరు పేదలందరికీ సంపూర్ణ ఆరోగ్య వంతులుగా చేయడానికి ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రవేశపెట్టినట్టు జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి తెలిపారు. గురువారం భీమవరం మండలం తాడేరు గ్రామ సచివాలయంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ను, శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం లో వ్యాధిని గుర్తించడం దానిని తగ్గించేందుకు వివిధ రకాల వైద్య సేవలు అందించి మందులు ఇవ్వనున్నట్టు తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ వైద్యం' కార్యక్రమంలో భాగంగా104 వాహనాన్ని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ భాను నాయక్, గృహ నిర్మాణశాఖ ఈఈ బి. వెంకట రమణ, తహశీల్దారు వై. రవి కుమార్, పురపాలక సంఘం కమిషనరు యస్. శివ రామ కృష్ణ, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్య సేవలు

- **ఫ్యామిలీ డాక్టర్, 104 సేవలను సద్వినియోగంచేసుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ వెల్లడి**

**విశాలాంధ్ర-ఏలూరు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేరువలో ఆధునిక వైద్య సేవలను ఉచితంగా అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్. వె. ప్రసన్న వెంకటేష్ కోరారు. ముఖ్యమంత్రి జగన్ పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగం గుట్ల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా, స్థానిక ఏలూరు పట్టణంలోని శనివారపుపేటలో ఉన్న వైయస్సార్ హెల్త్ క్లినిక్ వద్ద గురువారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంని, 104 వాహనాన్ని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందరికీ మంచి ఆధునిక వైద్యం అందించాలనే సహృదయంతో తాము ఉంటున్న ఊర్లోనే వైద్య సేవలు అందించే ప్రక్రియలో భాగంగా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రతి డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో 16 రకాల టెస్టులు 67 రకాల మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. 104 సేవల వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ వాహనంలో అమర్చిన వైద్యపరికాలాలను పరిశీ లించి స్వయంగా డాక్టర్లచే బీపీ పరీక్షను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆశ , డిఐఓ నాగేశ్వరరావు, డాక్టర్లు మంజుషా,జోషి రాయ్, పూర్ణచంద్ర,104 వాహన జిల్లా కోఆర్డినేటర్ గణేష్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎస్. వెంకటకృష్ణ,104 వాహన సిబ్బంది, సి హెచ్ ఓ లు, ఆశ, ఏఎన్ఎంలు, ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**- జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ శర్మ**

**విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్:** జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టడానికి రహదారులపై వాహన తనిఖీలను ముమ్మరంగా నిర్వహించాలని జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ శర్మ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలలో ఏలూరు, చింతలపూడి, జంగారెడ్డి గూడెం, పోలవరం, కైకలూరు, నూజివీడు ఎస్ ఇ బి,ఎస్ ఐ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ గంజాయి, సారా అక్రమ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ మాఫియా కార్యకలాపాలు జరగకుండా అధికారులు ముందస్తు సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్ఇబి అదనపు ఎస్ పి ఎన్. సూర్యచంద్ర రావు, శ్రీనివాస చౌదరి, సూపర్డెంట్ అరుణ కుమారి, అసిస్టెంట్ సూపర్డెంట్ అమర బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

షెడ్యూలు-I

**ఫారం-A**

**బహిరంగ ప్రకటన**

**(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్ట్సీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రెజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 6 క్రింద)**

**M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్ యొక్క ఋణదాతల సమాచారం కొరకు**

| సంబంధిత వివరములు | | |
|---|---|---|
| 1. | కార్పొరేట్ డెటార్ పేరు | M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్ |
| 2. | కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది | 13-12-2001 |
| 3. | కార్పొరేట్ డెటార్ క్రింద ఇన్‌కార్పొరేషన్ / నమోదిత అథారిటీ | రిజిష్ట్రార్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ |
| 4. | కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు సంఖ్య / పరిమిత ఋణ గుర్తింపు సంఖ్య | U72200TG2001PLC038202 |
| 5. | కార్పొరేట్ డెటార్ నమోదిత కార్యాలయం మరియు ప్రిన్సిపల్ (ఏదైనా) కార్యాలయ చిరునామా : | రిజిష్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం.201, హెచ్.నెం. 7-1-396/2/10/1/201, శ్రీ వెంకట్ రెసిడెన్సీ బికె గూడ, హైదరాబాద్-500018, తెలంగాణ. |
| 6. | కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి దివాలా ఉత్తర్వు ప్రారంభ తేది | 31.03.2023 |
| 7. | దివాలా తీర్మానం ప్రాసెస్‌కు సుమారుగా ముగింపు తేది | 05.04.2023 |
| 8. | మధ్యంతర దివాలా పరిష్కార నిపుణునిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల యొక్క పేరు మరియు నమోదిత నెం. | కృష్ణమోహన్ గోళ్ళమూడి IBBI/IPA-003/IP-N000161/2018-19/11952 |
| 9. | బోర్డుతో నమోదు చేయబడిన ప్రకారము మధ్యంతర దివాలా పరిష్కార నిపుణుల యొక్క చిరునామా మరియు ఈమెయిల్ ఐడి | ఫ్లాట్ నెం.107, మౌర్య టవర్స్, హెచ్.నెం.1-9-648/107, ఆడిక్‌మెట్ రోడ్డు, విద్యానగర్, హైదరాబాద్-500 044. krishnamohangollamudi@gmail.com |
| 10. | మధ్యంతర దివాలా పరిష్కార నిపుణులకు ఉత్తర ప్రత్యుత్తరముల కొరకు ఉపయోగించబడు చిరునామా మరియు ఈమెయిల్ ఐడి | F26, రాఘవరత్న టవర్, చిరాగ్ అలీ లైన్, అబిడ్స్, హైదరాబాద్-500 001. ip.sreeveninfocom@gmail.com |
| 11. | క్లెయిమ్స్ దాఖలు కొరకు ఆఖరి తేది | 19.04.2023 |
| 12. | మధ్యంతర దివాలా పరిష్కార నిపుణులచే నిర్ధారించబడిన సెక్షన్ 21లోని ఉప సెక్షన్ (6ఎ) యొక్క నిబంధన (బి) క్రింద ఋణదాతల యొక్క వర్గీకరణ | క్లాస్(లు) యొక్క పేరు: వర్తించదు |
| 13. | ఒక్కొక్క క్లాస్‌లో ఋణదాతల యొక్క అధీకృత ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న మధ్యంతర దివాలా నిపుణులుగా గుర్తించబడిన వారి పేర్లు (ఒక్కొక్క క్లాస్‌లో మూడు పేర్లు) | 1.) 2.) వర్తించదు 3.) |
| 14. | ఎ) సంబంధిత ఫారములు మరియు బి) అధీకృత ప్రతినిధుల వివరములు లభ్యమగు ప్రదేశం | వెబ్‌లింక్ : https://ibbi.gov.in/home/downloads IBBI క్రింది ఫామ్స్ (ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్ట్సీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రెజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 భౌతిక చిరునామా : వర్తించదు |

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించుటకు **31-03-2023 తేదీన (5 ఏప్రిల్ 2023న ఆర్డర్ అప్‌లోడ్ చేయబడింది)** నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ I వారు ఉత్తర్వులు జారీచేసినారు.

**ఎంట్రీ నెం.10 పై తెలిపిన చిరునామా వద్ద ఇంటెరిమ్ రెజల్యూషన్ ప్రొఫెషనల్‌కు 19.04.2023న లేదా అలోగా** రుజువులతో తమ క్లెయిమ్స్ దాఖలు చేయవలసిందిగా M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్ క్రెడిటార్లను కోరబడుచున్నారు. ఫైనాన్షియల్ క్రెడిటార్లు వారి క్లెయిములను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే, రుజువులతో దాఖలు చేయవలెను. ఇతర క్రెడిటార్లందరూ స్వయంగా లేదా తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానంలో రుజువులతో క్లెయింలు దాఖలు చేసుకోవచ్చును. క్రమ సంఖ్య 12 లో తెలిపిన వివరాల ప్రకారం వర్గీకరించబడిన ఆర్థిక ఋణ దాతలు ఎవరైనా ఉన్నచో వారు క్రమ సంఖ్య 13 లో తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురు దివాలా నిపుణుల నుండి ఒకరిని ఫారం-CA ద్వారా వారి వర్గానికి అధీకృత ప్రతినిధి గా వ్యవహరించుటకు ఎంపిక చేసుకొనవచ్చును. (వర్తించదు). తప్పుడు సమాచారం లేదా అసంబద్ధ సాక్ష్యములు దాఖలు చేసినచో జరిమానాలు విధించబడును.

తేది : 07.04.2023 సం/- కృష్ణమోహన్ గోళ్ళమూడి, మధ్యంతర దివాలా పరిష్కార నిపుణులు
ప్రదేశం : హైదరాబాద్ M/s.శ్రీవెన్ ఇన్ఫోకామ్ లిమిటెడ్, Mob:9573622744


దళిత, మైనారిటీలపై దాడులకు వ్యతిరేకంగా

# 11న చలో విజయవాడ విజయవంతం చేయాలి

**రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**

**విశాలాంధ్ర-భీమవరం:** దళితులు, మైనారిటీలపై రాష్ట్రంలో నిత్యం జరుగుతున్న అకృత్యాలు, హత్యలు, దాడులకు వ్యతిరేకంగా దళిత ప్రజాసంఘాలు, వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 11 న జరుపతలపెట్టిన ఛలో విజయవాడ విజయవంతం చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. గురువారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం నందు దళిత,ప్రజా సంఘాలు,వామపక్షాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు అధికమయ్యాయన్నారు. దళితులకు వ్యతిరేకంగా అరాచక పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వైఖరినికి నిరసనగా ఈనెల 11 న చేపట్టిన ఛలో విజయవాడ కార్యక్రమంలో అధికసంఖ్యలో దళిత, మైనారిటీలు పాల్గొని విజయవంతం చేయాలని భీమారావు కోరారు.దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ దళితుల రక్షణకు ఎన్నిచట్టాలు వున్నా దళితులపై దాడులు ఆగడం లేదన్నారు. ప్రభుత్వాలు దళిత వ్యతిరేక వైఖరి కారణంగానే దళితులకు న్యాయం జరగడం లేదన్నారు. కులవివక్ష పోరాటసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతికుమార్ మాట్లాడుతూ మనువాద ఎజెండా తో పనిచేస్తున్న బిజెపి పాలిత రాష్ట్రాలతో సమానంగా ఏపీ లోను దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ దళితులపై దాడులకు పాల్పడుతూ సంక్షేమ పథకాలను నీరుగారుస్తూ దళిత వ్యతిరేక పాలన సాగిస్తున్న వైసీపీకి గుణపాఠం చెపుతామన్నారు. .సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వైకుంతరావు,ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్,ముస్లిం మైనారిటీ నాయకులు చాన్ బాషా,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సనపల శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు చెల్లబోయిన వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

## డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం నిర్మించాలి

**అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్**

**విశాలాంధ్ర - ఏలూరు :** ఏలూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు వెంటనే ఏర్పాటు చేసి, విద్యార్థుల చదువులు సక్రమంగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని అఖిలపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. గురువారం ఏలూరు మర్చంట్ చాంబర్ కళ్యాణ మండపంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాశ్వత భవనాల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని ప్రసం గించారు. కాలేజీ విద్యార్థి పాసల దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి అరటి కట్ల రవి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ రామ్మోహనరావు, టిడిపి నాయకులు చోడే వెంకటరత్నం, సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ ఏలూరులో 2008 లో ప్రారంభించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఇప్పటికీ స్వంత భవనాలు లేకపోవడం సరికాదన్నారు. ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో పాటు మంజూరైన 7 కాలేజీలకు భవనాలు ఏర్పడగా, ఏలూరు జిల్లా కేంద్రలోని కాలేజీకి నేటికీ సక్రమమైన వసతులతో కూడిన భవనాలు ఏర్పాటు చేయక పోవడం బాధాకరం అన్నారు. విద్యార్థులకు భవిషత్ కార్యాచరణపై సూచనలు, సలహాలు యిచ్చారు. పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి ఎం. క్రాంతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లెనిన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అనిల్, న్యాయవాది కృష్ణారావు,ఐలూ నాయకులు ఒ.శైలజ, ఎస్సీ ఎస్టీ రైట్స్ అసోసియేషన్ నాయకులు ఎం. అజయ్, హేలపూరి బాలోత్సవ సంఘం నాయకులు జి.నరసింహారావు, ఏఐటీయుసి నాయకులు బండి వెంకటేశ్వరరావు ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు తదితరులు పాల్గొని విద్యార్థులకు మద్దతు తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల శాశ్వత భవనాల సాధనకు వారి సలహాలు, సూచనలు విద్యార్థులకు అందించారు.కాలేజీ విద్యార్థి జగదీష్ ఆహ్వానితు లకు స్వాగతం పలకగా కాలేజీ విద్యార్థిని క్రీస్తు కుమారి వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు ఠాగూర్ రాజా, రాజేశ్వరి, శ్రావణి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. పలువురు విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

**విశాలాంధ్ర-ఉంగుటూరు:** ఉంగుటూరు మండలంలో దాళ్వ పంట వరి కోతలు ప్రారంభమ య్యాయని, వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఉంగు టూరు మండల వ్యవసాయ సలహా మండలి సమా వేశం కోరింది. గురువారం ఉంగుటూరు మండలం గొల్లగూడెం రైతు భరోసా కేంద్రం వద్ద సర్పంచ్ కరప శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ధాన్యం దిగుబడులకు సరిపడా గోనె సంచులు కొరత లేకుండా నిల్వ ఉంచాలని ,రవాణా కోసం వాహనాలు, ట్రక్ సీట్లు ఇబ్బందులు లేకుండా చేయాలని రైతులు కోరారు. సమావేశంలో ఏలూరు వ్యవసాయ ఏడిఏ లలిత సుధా, ఉంగుటూరు మండల ఏవో బాలిన వెంకటేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసు నిందితుల అరెస్ట్

**విశాలాంధ్ర -నూజివీడు టౌన్:** నూజివీడు రూరల్ సర్కిల్ పరిధిలోని బొద్దనపల్లి మామిడి తోటలో జరిగిన హత్య కేసు పోలీసులు గంటల వ్యవధిలో చేదించి నిందితులను గురువారం విలేకరులతో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నూజివీడు డిఎస్ పి ఏ అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మైల వరానికి చెందిన నాగమణి (28) భర్తతో విడిపడి సుమారు నాలుగేళ్ల క్రితం ఆగిరిపల్లి మండలం సీతారామపురం కి చెందిన పాలకుర్తి గోపి తో సహజీవనం చేస్తున్నది . ఇరువురు బ్రతుకు తెరువు నిమిత్తం కోళ్ల దొడ్డిలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే బొద్దనపల్లికి చెందిన కోటేశ్వరరావుతో నాగమణి వివాహేతర సంబంధ కొనసాగిస్తున్నది. ఇరువురి మధ్య కలతలు రావడంతో నాగమణి తిరిగి మొదటి వ్యక్తి గోపి దగ్గరికి వెళ్ళిపోవాలనుకుంది. అందుకు కోటేశ్వరరావు ఒప్పుకోకపోవడంతో గోపి నాగమణి పథకం ప్రకారం 5వ తేదీ అర్ధరాత్రి మామిడి తోటలో పాకలో నిద్రిస్తున్న కోటేశ్వరావుపై గోపి, నాగమణిలు ఇరువురు గొడ్డలితో దాడి చేశారు. దీంతో కోటేశ్వరావు అక్కడికక్కడే మృతి చెందాడు. రూరల్ సీఐ ఆర్ అంకబాబు ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్ఐ ఎం.చంటిబాబు తన సిబ్బందితో కలిసి నూజివీడు మండలం చెక్ పోస్ట్ వద్ద నింది తులు అరెస్ట్ చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలించ నున్నట్లు డిఎస్పి తెలిపారు. ఈ సమావేశంలో సిఐ ఆర్ అంకబాబు, రూరల్ ఎస్ఐ టి.రామకృష్ణ, ఆగిరిపల్లి ఎస్ఐ ఎం. చంటిబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, SAJEEV KUMAR P S (New Name), S/o, PURUSHOTHAMAN NAIR GOPALAPILLA, Previously Called SAJEEV KUMAR PURUSHOTHAMAN NAIR (Old Name), Resident of D.No. 19-16-81/4, Veera Swamy Nagar, Bhimavaram, Bhimavaram Mandal, W.G. Dist, A P-534201 Now Changed my Name from SAJEEV KUMAR PURUSHOTHAMAN NAIR (Old Name) to SAJEEV KUMAR P S (New Name). Today onwards Use my New Name for all further Transactions.


## ఇలా నియమించారు... అలా పంపేశారు

- **లింగపాలెం ఎపిఓ నియామకంపై హైడ్రామా**
- **అధికారులు, ప్రజాప్రతినిధులు వ్యవహరించిన తీరుపై విమర్శలు**
- **కలెక్టర్ జోక్యం చేసుకోవాలని ప్రజల అభిప్రాయం**

**విశాలాంధ్ర - లింగపాలెం :** ఇలా జాయిన్ చేసుకున్నారు.. గంటల వ్యవధిలో బదిలీ చేసేశారు. ఇప్పుడు ఈ సంఘటన చర్చనీయాంశమైంది. లింగపాలెం మండలానికి గత నెల 17వ తేదీన ఉపాధి పథకం ఎపిఓని నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. ఈ స్థానంలో పనిచేస్తున్న ఎపిఓని ఉంగుటూరు మండలానికి బదిలీ చేశారు. లింగపాలెం మండలానికి కొత్తగా నియమించిన ఎపిఓ నాయకులను ప్రసన్నం చేసుకోవటానికి 13 రోజులు పట్టింది. నాయకుల అంగీకారం లేకుండా విధుల్లోకి తీసుకోవటం జరగదంటూ సంబంధిత అధికారి ఆదేశించటంతో వీరి ప్రసన్నం చేసుకోవటానికి రోజులు గడిచిపోయాయి. ఎట్టకేలకు ఏప్రిల్ ఒకటవ తేదీన విధుల్లో చేరటానికి అంగీకరించారు. కాని విధుల్లో చేరినట్టు లిఖితపూర్వకంగా ఆదేశాలు ఇవ్వలేదు. ఇంతలో ఈనెల 3న జిల్లా డ్వామా కార్యాలయానికి రమ్మని ఎపిఓకి పిలుపు వచ్చింది. ఈ ఎపిఓ జిల్లా కార్యాలయంలోకి వెళ్ళాక నిన్ను మరో మండలానికి బదిలీ చేశాము.. అక్కడకు వెళ్ళి జాయిన్ అవ్వాలని ఆదేశించారు. చేసేదిలేక కళ్ళనీరు పెట్టుకుని ఈ ఎపిఓ తనకిచ్చిన ఆర్డరుతో వెనుతిరిగి వచ్చారు. ఇక లింగపాలెం మండలానికి వేరే మండలంలో టెక్నికల్ అసిస్టెంటుగా పనిచేస్తున్న వారిని నియమించి వీరికి ఎపిఓ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ వ్యవహారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వ్యవహరించిన తీరు వివాదాస్పదంగా మారింది. దీనిపై సర్వత్రా విమర్శలు తలెత్తుతున్నాయి. నాయకులకు ఇష్టమైన ఎపిఓని నియమించుకోవాలంటే ముందు మరొకరిని నియమించటం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. బాధ్యతలు తీసుకున్న ఎపిఓని కొన్ని రోజులైనా పనిచేయనివ్వకుండా గంటల వ్యవధిలో బదిలీ చేయటం ఇదేం న్యాయమంటూ విమర్శిస్తున్నారు. దీనిపై కలెక్టర్ జోక్యం చేసుకోవాలని నిజాయితీగా వ్యవహరిస్తారనే పేరున్న కలెక్టర్ దర్యాప్తు చేయిస్తే ఈ సంఘటనలో అనేక వాస్తవాలు వెలుగు చూస్తాయని మండల ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## మంచినీటి చెరువు కల నెరవేరింది

**విశాలాంధ్ర - కలిదిండి:** ఉప్పుటేరును ఆనుకుని ఉన్న పల్లిపాలెం గ్రామాల ప్రజలకు మంచినీటి చెరువు కల తన హయాంలో నెరవేర్చడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని చిన తాడినాడ గ్రామ పంచాయతీ పరిధిలో పల్లిపాలెం గ్రామ ప్రజలు నాలుగు దశాబ్దాల నుంచి మంచినీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచినీటి కొరత ఇబ్బందులు తమ దృష్టికి రావడంతో అధికారులను సమన్వయపరచి పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి చెరువుకు జల పూజ చేసి ప్రజలకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ కుసం పూడి కనకదుర్గా రాణి, సర్పంచి గండికోట ఏసుబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు సాగి చిన్నబ్బాయి రాజు, అల్లూరి. సత్యనారాయణ రాజు, జంపన చిన్న రాము, పెనుమచ్చ కృష్ణంరాజు, జంపన సురేష్ రాజు, శీలం ప్రసాద్, యాళ్ళ రత్నం రాజు, స్టీవెన్, జమ్ము సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసూతి సమస్యల్ని గుర్తించేందుకు వైద్య శిబిరాలు

**విశాలాంధ్ర - భీమవరం :** మహిళల్లో వచ్చే ప్రసూతి సమస్యల్ని గుర్తించేందుకు ఉచిత వైద్య శిబిరాలు, మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అన్నారు. గురువారం భీమవరం పురపాలక సంఘం పరిధిలో శ్రీకృష్ణ దేవరాయ కళ్యాణ మండపంలో భీమవరం అబ్స్టెట్రిక్స్ గైనిక్ సొసైటీ (బోగస్సి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పట్టణంలో ఉన్న పేద ప్రజలకు సేవ చేయాలని మంచి దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని వినియో గించుకోవాలని ఆయన కోరారు.ఈ ఉచిత మెగా శిబిరం ఏర్పాటు చేసిన భీమవరం అబ్స్టెట్రిక్స్ గైనిక్ సొసైటీ (బోగస్సి) వారిని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా రెవిన్యూ అధికారి కె. కృష్ణ వేణి మాట్లాడుతూ మహిళలు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు.మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ పై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. మహేశ్వర రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ సంస్థ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించి ముందస్తుగానే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ క్యాన్సర్‌కు సంబంధించి ముందుగా స్క్రీన్ పరీక్షలు చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా వివేజ్ ఫౌండేషన్ సేవా సంస్థను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బోగస్సి సంస్థ సెక్రటరీ డాక్టర్ జి. సుజియశ్రీ, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్.సుంకర నరస వాణి, ట్రెజరర్ డాక్టర్ రమ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ రామ లక్ష్మి, డాక్టర్ కవిత, డాక్టర్ కృష్ణ కుమారి, గ్రంధి వెంకట్రావు, గ్రంధి సురేష్, గ్రంధి స్వప్న, ఎల్.సాయి శ్రీనివాస్, గైనకాలజిస్టు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ మాదిరెడ్డి స్వరాజ్య లక్ష్మి , డాక్టర్ రమ్య, పలువురు వైద్యులు, తది తరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు

**విశాలాంధ్ర - గణపవరం:** నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి కృషి చేస్తానని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. గురువారం గణపవరం మండలం చిలకంపాడు గ్రామంలో జగనన్న కాలనీలో రూ.46 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ జల జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి గ్రామానికి త్రాగు నీరు అందించే ఉద్దేశ్యంతో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా 30 వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్ , సంపు,పైప్ లైన్ నిర్మాణం త్వరలో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చొక్కా అప్పారావు, ఎంపీపీ దండు వెంకటరామరాజు, జెడ్పీటీసీ దేవరపు సోమలక్ష్మి బాబుల్, మండల పార్టీ కన్వీనర్ దండు రాము, పాతం శెట్టి శ్రీనివాస్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు ఆశయ సాధనకు శ్రమించిన కడలి గంగిశెట్టి

**సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు**

**విశాలాంధ్ర - భీమవరం:** కమ్యూనిస్టు ఆశయ సాధనే లక్ష్యంగా కష్టజీవుల అభ్యున్నతికి నిస్వార్ధంగా జీవితాంతం శ్రమించిన తొలితరం కమ్యూనిస్టు కడలి గంగిశెట్టి జీవితం అందరికీ ఆదర్శం కావాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. ఇటీవల నవుడూరులో వృద్ధాప్యంతో మృతి చెందిన సీపీఐ తొలితరం నేత కడలి గంగిశెట్టి సంతాపసభ గురువారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా భీమారావు గంగిశెట్టి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, దోపిడీలేని సమసమాజ స్థాపన లక్ష్యంగా గంగిశెట్టి మొక్కవోని ధైర్యంతో విరామమెరుగని పోరాటాలు చేశారన్నారు. భూమి కోసం భుక్తి కోసం శ్రమజీవుల విముక్తి కోసం సీపీఐ నిర్వహించిన అనేక ఉద్యమ, పోరాటాల్లో గంగిశెట్టి క్రియాశీలక పాత్ర నిర్వహించారన్నారు. గంగిశెట్టి మృతి సీపీఐకి తీరనిలోటుగా పేర్కొంటూ నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్ సంతాపసభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఎన్నో కమ్యూనిస్టు ఉద్యమ పోరాటాల్లో అమరజీవి యాళ్ళబండి పోలిశెట్టితో కలసి గంగిశెట్టి ఉద్యమించారన్నారు. నీతి, నిజాయితీతో సీపీఐ ఉద్యమాభి వృద్ధికి గంగిశెట్టి ఎనలేని కృషి చేశారన్నారు. ప్రజానాట్యమండలి ద్వారా అనేక కళారూపాలు ప్రదర్శించి ప్రజలను చైతన్య వంతులను చేయడంలో తన వంతు కృషి చేశారన్నారు.సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.వైకుంఠం మాట్లాడుతూ గంగిశెట్టిప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు సాగించారన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళింగ లక్ష్మణరావు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సనపల శ్రీనివాస్,ఛాన్ భాషా, రాంబాబు తదితరులు పాల్గొని గంగిశెట్టి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కడలి గంగిశెట్టి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**విశాలాంధ్ర -భీమవరం:** కమ్యూనిస్టు ఆశయ సాధనకు తుది శ్వాస వరకు ఎర్ర జెండా నీడన బతికిన కడలి గంగిశెట్టి ధన్యజీవి అని, ఆయన ఆశయ సాధనకు యువత నడుం బిగించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నెక్కంటి సుబ్బారావు పిలుపునిచ్చారు. సీపీఐ తొలితరం నేత కడలి గంగిశెట్టి సంస్మరణ సభ గురువారం వీరవాసరం మండలం నౌడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, దోపిడీలేని సమసమాజ స్థాపన లక్ష్యంగా గంగిశెట్టి మొక్కవోని ధైర్యంతో విరామమెరుగని పోరాటాలు చేశారని కొనియాడారు. భూమి కోసం భుక్తి కోసం శ్రమజీవుల విముక్తి కోసం సీపీఐ నిర్వహించిన అనేక ఉద్యమ, పోరాటాల్లో గంగిశెట్టి క్రియాశీలక పాత్ర నిర్వహించారని, పోలీసుల అక్రమ నిర్బంధాలు, అణచివేతను లెక్కచేయకుండా పనిచేశారన్నారు. సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి డి.వి.ఎస్.వర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, జిల్లా సమితి సభ్యులు ఎం.లక్ష్మిపతి, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంక కృష్ణమూర్తి, డిసిఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకట స్వామి, సంకు మనోరమ, సిపిఎం నాయకులు జుత్తిగ నరసింహ మూర్తి, వీరవాసరం జడ్పీటీసీ గుండ జయప్రకాష్ నాయుడు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా డి.వి.ఎస్.వర్మ , రామకృష్ణ రచించిన కడలి గంగిశెట్టి జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫ్యామిలి డాక్టర్‌ను సద్వినియోగం చేసుకోండి

**విశాలాంధ్ర -కైకలూరు :** పేదల ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధకి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రత్యక్ష నిదర్శనం అని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొ న్నారు. కైకలూరు మండలం లోని భుజబలపట్నంలో ఫామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా కొల్లేటికోట ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యులు,సిబ్బంది ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావును దుశ్శాలువా, పూలమాలలతో స్వాగతించారు. అనంతరం నూతన 104 వాహనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన రోగులతో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లా డుతూ వైద్యాన్ని ఇంటింటికి అందుబాటులోకి తెచ్చి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడివి వెంకట కృష్ణమోహన్, గ్రామ సర్పంచ్ గురజాల రామ తులసి తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు 22,470 మంది హాజరు

**విశాలాంధ్ర-ఏలూరు:** పదవ తరగతి పరీక్షలలో భాగంగా గురువారం జరిగిన హిందీ పరీక్షకు 22,796 మంది విద్యార్థులకు, 22,470 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. రవి సాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 326 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ 51, జిల్లా కలెక్టర్ 01, డిస్ట్రిక్ట్ లెవెల్ అబ్జర్వర్ 05, జిల్లా విద్యాశాఖాధి కారి,05 , ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ 05 మొత్తం 67 పరీక్షా కేంద్రములను తనిఖీ చేసినట్లు తెలిపారు. గురువారం జరిగిన పరీక్షలలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాలేదన్నారు.

## మిషన్ వాత్సల్య పథకం సద్వినియోగం చేసుకోవాలి

**విశాలాంధ్ర- కుక్కునూరు:** తల్లిదండ్రులులేని 18 ఏళ్ల లోపు పిల్లలకు ఆర్థిక అవసరాలు తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రాయోజిత పథకం మిషన్ వాత్సల్య స్కాలర్ షిప్ ను సద్వినియోగం చేసుకోవా లని కుక్కునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు సూచించారు. స్కాలర్ షిప్ ద్వారా పిల్లలకు నెలకు రూ. 4వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకము కేంద్ర, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడు తుందని వివరించారు. ఒక కుటుంబం లో ఇద్దరు పిల్లల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నిరుపేద, నిస్సహాయ స్థితిలో 18 సంవత్సరాలు వయస్సు లోపు పిల్లలు అర్హులని తెలిపారు. వితంతువు, విడాకులు తీసుకున్న లేక కుటుంబం వదిలివేసిన తల్లిని కలిగిన పిల్లలు, అనాధ, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్న అనాధ బాలలు అర్హులన్నారు. ఈ పథకానికి అర్హులైన పిల్లలకు గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ ఆదాయం రూ.72వేలు, పట్టణ ప్రాంతాలలో కుటుంబ ఆదాయం రూ.96వేలు మించి ఉండరాదన్నారు.

## దెబ్బతిన్న పంటల పరిశీలన

**విశాలాంధ్ర-ఉంగుటూరు:** ఉంగుటూరు మండలంలో గత మార్చి నెలలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను సూపర్ చెకింగ్ కోసం గురువారం ఏలూరు ఏడిఏ లలిత సుధా పరిశీలించారు. అక్కుపల్లి గోకవరం, గొల్లగూడెం, ఎర్రమిల్లిపాడు, గోపాలపురం గ్రామాలలో ఆమె పర్యటించారు. ఆయా గ్రామాల రైతులతో ఆమె మాట్లాడారు. ఈ పంట నష్టాన్ని ఉంగుటూరు మండల వ్యవసాయ అధికారులు అంచనా వేసి వివరాలను ఉన్నతాధికారులకు పంపారు. ఆ పంటలను సూపర్ చెకింగ్ కోసం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఉంగుటూరు ఏవో బాలిన వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యామిలీ ఫిజీషియన్ విజయవంతం చేయాలి

**విశాలాంధ్ర-గణపవరం :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద, మధ్య తరగతి ప్రజల కోసం మన ఊరిలోనే మన ఇంటి వద్దనే ఉచిత వైద్యం ఏర్పాటు చేసినట్టు ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) అన్నారు. గురువారం గణపవరం ఇందిరమ్మ కాలనీ వద్ద సచివాలయం-2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇస్తారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి హెచ్ ఆర్ సంతోష్ నాయుడు, డాక్టర్ పి కిరణ్మయి,డాక్టర్ కె ప్రియాంక సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూరా అలంకారం, ఎంపీపీ దండు వెంకటరామ రాజు, కాకర్ల విష్ణు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**నిడమర్రులో:** మన ఊరిలోనే మన ఇంటి వద్దే ఉచిత వైద్య ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు( వాసు బాబు) అన్నారు. గురువారం మండలం బువ్వనపల్లి సచివాలయం-2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మాదిరిగా వైద్యం కోసం దాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, మన ఊరిలోనే మన ఇంటి వద్దే ఉచిత వైద్యం దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా వ్యాధి నివారణ సేవల్లో రాష్ట్రం ముందున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిలారి సత్యవతి, రవిబాబు, వెజ్జు వెంకటేశ్వరరావు, సంకు సత్య కుమార్, వెల్లంకి నరేష్, డాక్టర్ కె.భాగ్యశ్రీ ,డాక్టర్ పి. తేజశ్రీ ,డి. సంజీవ, ఎం. జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.

**కలిదిండిలో :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు వైద్యానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని తాడినాడ గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మధ్య తరగతి వర్గాల వారికి ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి వైద్య సేవలను అందించారన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు వైద్య విప్లవానికి నాంది పలికాయని అన్నారు. ముఖ్యమంత్రి జగనన్న పేదల సంక్షేమం కోసం అనితర సాధ్య రీతిలో సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ఇంటింటికి వైద్యులను పంపి మీ ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన. ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ కనకదుర్గా రాణి, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, సర్పంచి తాడి శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు సాగి చిన్నబ్బాయి రాజు, అల్లూరి సత్యనారాయణ రాజు, జంపన చిన్న రాము, నంబూరి శ్రీదేవి, పామర్తి సత్యనారాయణ, కలిదిండి పిహెచ్సి వైద్యులు ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వీరవాసరంలో:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేరువలో ఆధునిక వైద్య సేవలను ఉచితంగా అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు తెలిపారు. మండలంలోని కొణితివాడ ఆరోగ్యకేంద్రం పరిధిలోని మడుగు పోలవరం, కొణితివాడ గవరపాలెంలలో ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. మడుగు పోలవరంలో ఏఎంసి చైర్మెన్ కోటిపల్లి బాబు, కొణితివాడలో సర్పంచ్ బీశెట్టి లక్ష్మిలు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మానుకొండ ప్రదీప్ కుమార్, నాగరాజు శ్రీనివాసరాజు, మండల కన్వీనర్ ఓంకారం, సత్యనారాయణ, డా.టి.లక్ష్మీ అలేఖ్య, హెల్త్ అసిస్టెంట్ సిహెచ్ సత్యవతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**భీమడోలులో:** ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ సేవలను వినియోగించుకోవాలని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవాని రంగా, సర్పంచ్ పాము సునీత మాన్సింగ్ కోరారు. గురువారం భీమడోలు మండల స్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని స్థానిక మూడవ నెంబర్ గ్రామసచివాలయం వద్ద ప్రారంభించారు. రోగులకు వైద్య సేవలను గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రసాద్ అందజేశారు. ఆరోగ్య సిబ్బంది రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్, జెడ్పిటిసి మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో రోగులకు వారి నివాస ప్రాంతాల వద్ద వైద్య సేవలు అందుతాయన్నారు. కార్యక్రమంలో భీమడోలు సొసైటీ అధ్యక్షులు రాయపాటి సత్యశ్రీనివాస్, వైసీపీ నాయకులు పాము మాన్సింగ్, తుమ్మకుంట రంగా, రామకుర్తి నాగేశ్వరరావు, భీమడోలు ఎంపీటీసీ ముళ్ళగిరి జాన్సన్, వైద్య అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు

**విశాలాంధ్ర -కైకలూరు :** పార్టీ ఆదేశానుసారం గురువారం నుంచి ఈ నెల 20 వ తేదీ వరకు జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం దిగ్విజయం చేయడంలో మండల జేసిఎస్ కన్వీనర్లు, గ్రామ సచివాలయ కన్వీనర్లు అత్యంత పగడ్బందీ గా ప్రజారంజకంగా నిర్వహించి పార్టీ పటిష్టతకు పాటు పడాలని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు నియోజకవర్గ వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కైకలూరు రైల్వేస్టేషన్ వద్ద గల నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో గ్రామ సచివాలయ కన్వీనర్లు, మండల జేసిఎస్ కన్వీనర్లతో సమావేశం అయ్యారు.తొలుత కార్యక్రమం విధివిధానాలు చేపట్టవలసిన చర్యలు ఆచరణాత్మక ప్రణాళిక లను దృశ్య శ్రవణ విధానం ద్వారా వివరించిన అనంతరం కార్యక్రమం చేపట్టి పూర్తిచేయవలసిన విధానాన్ని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు వివరించి కార్యక్రమ కిట్స్, కార్యక్రమ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మండల జేసిఎస్ కన్వీనర్ అడవి వెంకట కృష్ణ మోహన్, ముదినేపల్లి ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, మండవల్లి మండల జేసిఎస్ కన్వీనర్ పెద్దిరెడ్డి శ్రీ రామ దుర్గాప్రసాద్, కలిదిండి ఎంపిపి చందన ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాల్లో భారతదేశానికి మంచి పేరు

**విశాలాంధ్ర - గణపవరం:** ప్రపంచ దేశాల్లో భారతదేశానికి అత్యున్నత గౌరవం లభించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషి ఎనలేనిదని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు నంద్యాల రామలింగరాజు అన్నారు. గురువారం గణపవరం మండలంలో బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కోయ్యల వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో పిప్పర, అగ్రహారం గోపవరం, గణపవరం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగరాజు, సుబ్బారావులు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పోలింగ్ బూత్, శక్తి కేంద్రాలు కన్వీనర్లు నియమకం చేసి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలివెల వెంకట శ్రీనివాస్, నందూరి శ్రీనివాస్, అడ్డగర్ల పుల్లారావు, ఎస్సీ మోర్చా మొరార్జీ ,బి రామారావు, గోపవరం జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద సురక్షిత త్రాగునీరు తప్పనిసరిగా ఉంచాలి

**విశాలాంధ్ర-ఏలూరు:** వేసవి దృష్ట్యా జిల్లాలో నిర్వహిస్తున్న పదోతరగతి పరీక్షా కేంద్రాల వద్ద సురక్షిత మంచినీరును ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కస్తూరిభా నగరపాలక బాలిక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదోతరగతి పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించి పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సెంటర్లను పటిష్టమైన ఏర్పాట్లను సంబంధిత అధికారులు తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు

**విశాలాంధ్ర-భీమడోలు:** బీజేపీ 43వ ఆవిర్భావ వేడుకలను భీమడోలులో పార్టీశ్రేణులు ఘనంగా నిర్వహించారు. గురువారం భీమడోలు సంతమార్కెట్ వద్ద నున్న బీజేపీ స్తూపం వద్ద పార్టీ మండల అధ్యక్షులు ప్రవీణ్ పటేల్ స్థానిక నేతలతో కలిసి పార్టీజెండాను ఎగురవేసారు. స్వీట్లు,బిస్కెట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా ప్రవీణ్ పటేల్ మాట్లాడుతూ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఆరు రోజుల పాటు వేడుకలు నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా దళితమోర్చా అధ్యక్షులు మత్తి శ్రీనివాసశాస్త్రి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కృష్ణకుమారి పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్ విడుదల

**విశాలాంధ్ర కుక్కునూరు:** మా నమ్మకం (భవిష్యత్తు) నువ్వే జగన్ అనే పోస్టర్ ను గురువారం కుక్కునూరులో గ్రామ సచివాలయ మండల కన్వినర్ (జేసియస్) ఇన్‌చార్జి ఆవుల బాలకృష్ణ రెడ్డి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కుచర్లపాటి నర్సింహారాజు రాజు విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్తి గ్రామ సచివాలయం కన్వీనర్ ,గృహ సారథులు ప్రతి ఇంటికి ప్రజా మద్దతు పుస్తకం తీసుకువెళ్ళి, ముందుగా జగన్ అన్న గృహసారథులు పరిచయం చేసుకోవాలని, వారితో మమేకమై ప్రభుత్వంలో ఏమి పథకాలు ఇచ్చామో వారికీ అర్ధమయ్యేలా వివ రించాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రావు వినోద్, కుచర్లపాటి కృష్ణమరాజు, సోషల్ మీడియా మండల కన్వీనర్ మల్లేలా చంటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు విజయవంతం చేయాలి

**విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం:** 14 వ తేదీ వరకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని వైసీపీ పట్టణ అధ్యక్షులు పిపిఎస్.చంద్రరావు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లోని వైసీపీ కార్యాల యంలో పట్టణ అధ్యక్షులు పి పి ఎస్ చంద్ర రావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4 సంవత్సరాల పాటు రాష్ట్ర వ్యాప్తంగా రూ.2 లక్షల కోట్లకు పైగా డబ్బు ను నేరుగా ప్రజల ఖాతాలలో వేసిన ఘనత దేశ చరిత్రలోనే ఆంధ్రప్రదేశ్‌కి దక్కిందన్నారు. గృహ సారథి, సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లు, కౌన్సిలర్ లు,వైసీపీ నాయకులతో కలిసి ప్రతీ ఇంటికి వెళ్ళి ఈ నాలుగు సంవత్సరాలు ప్రభుత్వం ప్రజలకు అందించిన పథకాలను వివరించి జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను ఇంటి తలుపులకు అంటించాలని, 82960 82960 నంబర్ కి మిస్డ్ కాల్ చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి, అర్బన్ సచివాలయాల కో ఆర్డినేటర్ చలమల శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మంత్రి ధర్మాన వ్యాఖ్యలు అర్ధరహితం

**విశాలాంధ్ర-కొయ్యలగూడెం:** మహిళలను చంద్రబాబు ఓట్లు అడిగే హక్కు లేదు అని మంత్రి ధర్మాన వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి అన్నారు. మద్యపాన నిషేధం చేసి మరల ఓట్లు అడుగుతామని చెప్పిన వైసిపికి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా దోచుకు తింటూ ఏదో సంక్షేమం అమలు చేస్తున్నాము అనడం విడ్డురంగా ఉందన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసింది చంద్రబాబేనని గుర్తు చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వైసిపిని పూర్తి స్థాయి లో సాగనాంపడనికి సిద్ధంగా ఉన్నారన్నారు.

## విద్యార్థులకు జోగయ్య అభినందన

**విశాలాంధ్ర-పాలకొల్లు:** ఈ నెల 28,29,30 తేదీలలో న్యూఢిల్లి లో జరుగబోయే జాతీయ స్థాయి సాంభో బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన వై.యన్ కళాశాల విద్యార్థులను గురువారం మాజీ హెూమ్ మంత్రి చేగొండి హరిరామ జోగయ్య ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు మంచి కోచింగ్ ఇస్తూ, జాతీయ స్థాయిలో ప్రతిభవంతులుగా తీర్చిదిద్దుతున్న చీఫ్ కోచ్ పాండ్రంగి రుక్మాకర రావు ను, శాలువాతో సత్కరించారు. విద్యార్థులు మరింత ఉన్నతస్థాయికి వెళ్లాలని ఎన్నో పథకాలు గెలుచుకుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మోసం చేసిన వ్యక్తి అరెస్టు

**విశాలాంధ్ర - గణపవరం:** గణపవరం (గొల్లల దిబ్బ ) గ్రామానికి చెందిన ముదునూరి శ్రీనివాసరాజు అనే వ్యక్తి గణపవరం, చుట్టుపక్కల గ్రామాలలో చీటీలు కట్టించుకుని పాటదారులకు సొమ్ము ఇవ్వకుండా, కొంతమంది వ్యక్తుల వద్ద డబ్బు అప్పుగా తీసుకుని వారికి కూడా డబ్బు ఇవ్వకుండా మోసం చేసి నందున శ్రీనివాసరాజు పై గణపవరం పోలీస్ స్టేషన్ గురువారం కేసు నమోదు, అరెస్టు చేసినట్లు ఎస్ఐ వేముల వెంకటేశ్వరరావు తెలిపారు. సుమారు మూడు కోట్లు మోసం చేసినట్లు ఫిర్యాదులు వచ్చినందున కేసు నమోదు చేశామని, కేసులో నిందితుడు శ్రీనివాసరాజును తాడేపల్లిగూడెం కోర్టుకి పంపినట్లు ఎస్ఐ తెలిపారు

## మామిడి రైతులకు అందుబాటులో మ్యాంగో హబ్

**విశాలాంధ్ర -నూజివీడు:** ఉమ్మడి కృష్ణాజిల్లా నూజివీడు ప్రాంత మామిడి రైతులకు మ్యాంగో హబ్ అందు బాటులో తీసుకొచ్చినట్లు గ్రామోదయ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్ చెరుకూరి అన్నారు. నూజివీడు మండలం లీలా నగర్ వద్ద గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన మ్యాంగో హబ్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మామిడి రైతాంగానికి అందుబాటులో గ్రామోదయ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాబార్డ్ , ఐటీసీ లిమిటెడ్ గుంటూరు సంయుక్త సహకారంతో మామిడి కేంద్రాన్ని (హబ్బును) ఏర్పాటు చేశామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినివి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిసి లిమిటెడ్ గుంటూరు విపి ఏబిడి కన్నన్ సేతు రామన్, నాబార్డ్ డీడీఎం అనిల్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం, రేషన్ బియ్యం స్వాధీనం

**విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం:** స్థానిక కొవ్వూరు రోడ్డులో ఉన్న మోక్ష రైస్ మిల్లుకి అక్రమంగా రేషన్ బియ్యం వెళ్తున్నాయన్న సమాచారం తెలుసుకున్న విజిలెన్స్ అధికారులు గురువారం దాడి చేసి పట్టుకున్నారు. విజిలెన్స్ సిఐ విల్సన్ బాబు మీడియాతో మాట్లాడుతూ బుట్టాయగూడెం నుండి ప్రజల నుండి రూ. 8లకు రేషన్ బియ్యం కొనుక్కుని ఇక్కడ రైస్ మిల్లుకు తీసుకువచ్చి రూ. 15కు అమ్ముతున్నట్లు విచారణలో తెలిసిందన్నారు. ఎఫ్. సి. ఐ.కి బియ్యం సప్లై చేసే మోక్ష రైస్ మిల్లులో జరిగిన ఈ ఘటనను ఆధారం చేసుకొని రూ.35 లక్షలు విలువ చేసే 1370 క్వింటాళ్ళ ధాన్యంను ,65 క్వింటాళ్ళ రేషన్ బియ్యం ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయనతో పాటు ఏ ఎస్. ఒ లక్ష్మణ బాబు,డిప్యూటీ తహశీల్దార్ రమేష్ ,వి.ఆర్. ఒ లు ,విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షలకు 11 మంది విద్యార్థులు గైర్హాజరు

**విశాలాంధ్ర - కలిదిండి:** 10 వ తరగతి పరీక్షలకు 11 మంది విద్యార్థులు గైర్ హాజరు అయినట్లు మండల విద్యాశాఖ అధికారి కె. నరేష్ కుమార్ గురువారం తెలిపారు. మండలంలో 5 పరీక్ష కేంద్రాలలో హిందీ పరీక్షలకు 11 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని అన్నారు. ఆరు తగలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ముగ్గురు విద్యార్థులు, కోరుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు, కలిదిండి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏ సెంటర్‌లో నలుగురు విద్యార్థులు, బి సెంటర్‌లో ఒక విద్యార్థి, బాసరపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక విద్యార్థి పరీక్షకు హాజరు కాలేదన్నారు. మొత్తం ఎనిమిది వందల ఎనభై తొమ్మిది మంది విద్యార్థులకు 878 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారున్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుంది

**విశాలాంధ్ర-టి.నరసాపురం:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ సాధిస్తుందని తెలుగు దేశం పార్టీ పోలవరం నియోజకవర్గం ఇన్‌చార్జి బొరగం శ్రీని వాసులు తెలిపారు. బందంచర్ల గ్రామంలో మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం ఇంటింటా తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్మోహనరెడ్డి పాలనపై అసంతృప్తిగా వున్నారని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నా యని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో జగన్మోహనరెడ్డి ఘోరంగా విఫలమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీ రామమూర్తి, నాయుడు రామకృష్ణారావు గౌడ్,పిన్నమనేని మధు, కొండపల్లి రవి, ఆచంట సూర్యనారాయణ, బొంతు సత్యనారాయణ, భీమవరపు జగన్మోహన రావు, జోనుబోయిన సోంబాబు, ఘంటా సతీష్, పెద్దిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆవిర్భావ వేడుకలు

**విశాలాంధ్ర - ఏలేశ్వరం :** భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలను మండలంలోని ఎర్రవరం గ్రామంలో పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఏనుగు ధర్మరాజు అధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. తొలుత పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ స్థాపించి 43 వసంతాలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏనుగు ధర్మరాజు, బీజేవైయం జిల్లా కార్యదర్శి కూరాకుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి బండారు సూరిబాబు పాల్గొన్నారు.

**కొత్తపేటలో :** కొత్తపేట మండల బిజెపి అధ్యక్షుడు పాలాటి మాధవస్వామి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ పాలూరి సత్యానందం, బిజెపి కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ కోటిపల్లి దామోదర్ పార్టీ జెండా ఎగురవేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి జనసంఘ్‌గా స్థాపించబడి, జనతాపార్టీగా విస్తరించి, భారతీయ జనతా పార్టీగా 1980లో ఆవిర్భవించిందని నాటి నుండి అనేక ఆటుపోట్లు తట్టుకొని నేడు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కార్యకర్తలు కలిగిన అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. నిస్వార్థం నిజాయితీ కలిగి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసే కార్యకర్తలు కలిగిన పార్టీ బిజెపి అన్నారు. నరేంద్ర మోడీ సారధ్యంలో భారత్ విశ్వగురువుగా తీర్చిదిద్దబడిందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా అధికారంలోకి వచ్చే విధంగా అందరూ కృషి చేయాలని, బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గొలకోటి వెంకటేశ్వరరావు, బిజెపి ఒబిసి మోర్చ జిల్లా కార్యదర్శి ఇళ్ల పళ్ళంశెట్టి, బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ఉద్ధరాజు ప్రసాదరాజు, బిజెపి ఓబిసి నాయకులు కుడుపూడి దావీదు రాజు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అన్యం సత్యనారాయణ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గణపవరం తహసీల్దారుగా లక్ష్మి

**విశాలాంధ్ర - గణపవరం:** గణపవరం తహసీల్దార్‌గా పిఎన్‌వి ఎస్ఎస్ లక్ష్మి గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇప్పటివరకు నిడమర్రు సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దారుగా పనిచేసి పదోన్నతిపై గురువారం గణపవరం తహసీల్దారుగా నియమితులయ్యారు. ఆమెను మర్యాదపూర్వకంగా మండలంలో ఉన్న వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది కలిశారు.

## సమన్వయ లోపమే పార్టీకి శాపమా!

**విశాలాంధ్ర-చాట్రాయి:** చంద్రబాబు నూజివీడు యాత్రకు వస్తున్న నేపథ్యంలో జరిపిన సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. చాట్రాయి మండల సర్వసభ్య సమావేశాన్ని నూజివీడు ఇన్‌చార్జి కార్యాలయంలో జరపాలని నిర్ణయించడంతో మా మండల సమావేశం నూజివీడులో జరపడం ఏంటి చాట్రాయి మండలంలో సమావేశం కూడా జరుపుకోలేమా అని కొంతమంది మేము నూజివీడు అయితే రాము అని చాట్రాయిలోనే సమావేశం పెట్టాలని పట్టుబట్టడంతో అనివార్యంగా గురువారం సాయంత్రం చీపురుగూడెం బొట్టు రామచంద్రరావు నివాసంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా టిడిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు,నియోజకవర్గ పరిశీలకులు వేణుగోపాల్ఇన్ చార్జి ముద్దరబోయిన హాజరయ్యారు. సభలో లీగల్ సెల్ నాయకులు అచ్చులు శ్రీనివాసరావు మాట్లాడుతూ పెద్ద నాయకులు పనితీరు మారకపోతే కార్యకర్తలమే మిమ్మల్ని మార్చేస్తామని హెచ్చరించారు.ఇన్ చార్జి పనితీరు మాట తీరు కూడా మారాలన్నారు. ముఖ్యంగా మందపాటి బసవా రెడ్డి, మోరంపూడి శ్రీనివాసరావుల మధ్య సమన్వయం జరిగినప్పుడే పార్టీ ముందుకు వెళ్ళుతుందన్నారు. బొడ్డు వేణుగోపాల్ వచ్చిన తర్వాత వివాదాలు పెరిగాయన్నారు. ఒకమండలంలో ఒక ఊరులో రెండు కార్యాలయాలు ఎందుకని ఒకే కార్యాలయంలో నడపాలన్నారు. జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి మాట్లాడుతూ సమన్వయ లోపమే శాపంగా మారిన మాట నిజమేనన్నారు. స్వచ్ఛందంగా తనపదవికి రాజీనామా చేస్తానని అందరూ అలాగే చేద్దాం అన్నారు. కొత్తవారికి అవకాశం ఇద్దామని గెలిచే వారిని నిలబెట్టుకుందాం అన్నారు. ఇన్ చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చర్చించుకోవడం ద్వారా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.కలిసి కట్టుగా పనిచేద్దామన్నారు. మండల టిడిపి అధ్యక్షులు మరిడి చిట్టిబాబు అధ్యక్షత నజరిగిన ఈ సభలో తెలుగు రైతు జిల్లా ప్రధానకార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, రైతుమహిళా జిల్లా కార్యదర్శి మాదాసు చంద్రకళ, టిడిపి మండల ప్రదాన కార్యదర్శి దుర్గారావు ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు కళ్ళేపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు పర్వతనేని సంఘీభావం

**విశాలాంధ్ర-చాట్రాయి:** లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని పెను మార్పులు తథ్యమని టిడిపి నూజివీడు నియోజకవర్గ యువ నాయకులు పర్వతనేని గంగాధర్ తెలిపారు.గురువారం అనంతపురం జిల్లా ఉరవకొండలో పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ ను కలిసి ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పర్వతనేని మాట్లాడుతూ పాదయాత్ర ప్రారంభ మైన నాటినుంచి మార్పులు జరుగుతున్నాయని రానున్న రోజుల్లో అధికార మార్పిడి తధ్యమన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్‌తో గ్రామీణులకు పూర్తివైద్యం

**విశాలాంధ్ర - అంబాజీపేట :** రాష్ట్రంలో పేద ప్రజలకు 24 గంటలు వైద్యం ఉచితంగా అందాలనే ఉద్దేశంతో ఏపీలో ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని సీఎం జగన్ ప్రవేశపెట్టారని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు చెప్పారు. దేశచరిత్రలోనే వైద్యసేవల విధానంలో నూతన విధానానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని, ఈ కాన్సెప్ట్ దేశ చరిత్రలోనే రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు. అంబాజీపేట మండలం తొండవరం గ్రామంలో 'ఫ్యామిలీ డాక్టర్' విధానాన్ని ఎంపీపీ వెంకటేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి జి. గౌతమి, సర్పంచ్ పేరాబత్తుల రామలింగరాజు, ఎంపిటిసి వాకపల్లి దొరబాబు, సొసైటీ చైర్మన్ కొర్లపాటి కోటబాబు, కార్యదర్శి వి. లక్ష్మీపతి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## 'మా నమ్మకం నువ్వే జగన్' విజయవంతం చేద్దాం

**విశాలాంధ్ర - పెదపూడి :** వైయస్సార్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గుండా ఈశ్వరరావు అన్నారు. గురువారం వాలంటీర్లు, గృహ సారథులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ గ్రామ కార్యకర్తలు, గ్రామ కన్వీనర్లు, ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈశ్వర్ అన్నారు.

## దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**విశాలాంధ్ర - రాజానగరం :** దేశ, రాష్ట్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ నాయకులు మోది సత్తిబాబు, జిల్లా ట్రెజరర్ అడబాల గణపతి రావు అన్నారు.బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన రాజానగరం బస్టాండ్ కూడలి వద్ద గురువారం బీజేపీ శ్రేణులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షులు పేపకాయల కాశీ బీజేపీ జండా ఆవిష్కరించారు. తీపి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మండల యువమోర్చా అధ్యక్షులు చవ్వా చరణ్ గుప్తా,నాయకులు బత్తిన వీరాంజనేయులు, బోయిడి దుర్గారావు,బిక్కిన కామరాజు చౌదరి, తిరుమలనాదని వెంకటేశ్వరరావు, ఆకుల నరేష్, వర్రె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 9 నుంచి జీ తెలుగు సూపర్ క్వీన్ 2 ప్రారంభోత్సవం

**విశాలాంధ్ర-రాజమండ్రి:** జీవితంలో విజేతలై నిలిచి ప్రేక్షకుల మనసులలో తమకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న పదిమంది నటీమణులతో ప్రముఖ టెలివిజన్ ఛానల్ జీ తెలుగు 'సూపర్ క్వీన్' అనే రియాలిటీ షోను ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల అపూర్వ ఆదరణతో విజయవంతమైన ఈ రియాలిటీ షో రెండో సీజన్ మరోసారి ఈనెల తొమ్మిదో తేదీన ప్రారంభిస్తూ ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ఆ ఛానల్ ప్రాంతీయ ప్రతినిధి తెలిపారు. ప్రేక్షకులకు వినోదం పంచుతూనే టైటిల్ కోసం పదిమంది మహిళామణుల మధ్య జరిగే పోరాటమే సూపర్ క్వీన్ 2. అని, ఏప్రిల్ 09న మధ్యాహ్నం 12 గంటలకు ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం కానుందన్నారు. సూపర్ క్వీన్ 2, ఏప్రిల్ 16 నుంచి ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు, జీ తెలుగులో చానల్లో ప్రసారం కానందని చెప్పారు. ఈ సీజన్లో విద్యుల్లేఖ రామన్, లిఖిత మూర్తి, మౌనిక యాదవ్, ఎస్తర్, ప్రియాంక, సుస్మిత, పవిత్ర, ప్రశాంతి, సుహాసిని వంటి బుల్లితెర నటీమణులతోపాటు తన డ్యాన్స్ అభిమానులను సంపాదించుకున్న కండక్టర్ ఝాన్సీ కిరీటం కోసం పోటీ పడనున్నారని వివరించారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**విశాలాంధ్ర-గొల్లప్రోలు :** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు బిజెపి పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆధ్వర్యంలో గురువారం భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ..ఏప్రిల్ 6, 1980న పార్టీ స్థాపించిన బిజెపి మహనీయులు శ్యామ్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ, ఎల్‌కె అద్వానీ, వాజపేయి, మహనీయులు స్థాపించడం జరిగిందని తెలిపారు. . అనంతరం భారత ప్రధాని మోడీ ప్రసంగం వినడం జరిగింది. అదేవిధంగా రాబోయే కాలంలో పార్టీ బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.